TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 163 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.07.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## భావితరాల కోసమే హిల్ట్ విధానం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని భూగర్భజలాల్లో విషపూరిత పదార్థాలు ఉన్నాయనీ, పారిశ్రామిక వ్యర్థ రసాయనాలే దీనికి కారణమని రాష్ట్ర పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికీ మేల్కోకపోతే హైదరాబాద్ కూడా ఢిల్లీ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మంగళవారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అనుమతితో 'హైదరాబాద్ పారిశ్రామిక భూవినియోగ మార్పిడి విధానం' (హెచ్ఐఎల్‌టీ) పై విధాన పత్రాన్ని ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా హిల్ట్ విధానం, దాని లక్ష్యం, ప్రజలు, ప్రభుత్వానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం నివాస ప్రాంతంగా మారుతుందని చెప్పారు. హైదరాబాద్ సిటీలోని పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) అవతలివైపునకు తరలిస్తామని చెప్పారు. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారని గుర్తు చేశారు. జీడీమెట్ల, ఉప్పల్, సనత్‌నగర్, చర్లపల్లి ప్రాంతాలు గతంలో ఇండస్ట్రియల్ జోన్లుగా జనావాసాలకు దూరంగా ఉండేవనీ, 50 ఏండ్లల్లో హైదరాబాద్ మహానగరంగా విస్తరించి, శివారు ప్రాంతాలన్నీ ప్రస్తుతం రెసిడెన్షియల్ కాలనీలుగా మారాయని చెప్పారు. ఇప్పుడు అక్కడ లక్షలాది మంది పౌరులు నివసిస్తున్నారని గుర్తుచేశారు.

ప్రస్తుతం పరిశ్రమలకు పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిసాయనీ, అక్కడి ప్రజలు ఇప్పటికే కాలుష్యకష్టాలు అనుభవిస్తున్నారని తెలిపారు. ఇండస్ట్రీలు, రెసిడెన్షియల్ ప్రాంతాలకు మధ్య బఫర్ జోన్లు లేవన్నారు. బఫర్ జోన్లు లేకపోవడం వల్లే ఎల్జీ పాలిమర్స్, భోపాల్ గ్యాస్ వంటి దుర్ఘటనలు జరిగాయని ఉదహరించారు. హిల్ట్ పాలసీ విషయంలో ప్రతిపక్షలు రాజకీయాలను పక్కనపెట్టాలని కోరారు. చైనాలో భూస్కై పాలసీ ద్వారా భారీ పరిశ్రమలను నగరం నుంచి అవతలకు తరలించారని చెప్పారు. తద్వారా ప్రపంచదేశాలకు చైనా ఆదర్శంగా నిలిచిందన్నారు. పారిశ్రామిక ప్రగతి కంటే ప్రజల ప్రాణాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. ఢిల్లీలో జనావాసాల మధ్య ఉన్న 168 పరిశ్రమలను ఇతర ప్రాంతాలకు తరలించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని సభ దృష్టికి తెచ్చారు. ఈ తీర్పు ప్రాతిపదికగా హిల్ట్ విధానం తీసుకొచ్చామన్నారు. కాలుష్యం వెదజల్లే పరిశ్రమలు ఓఆర్ఆర్ లోపల ఉండకూడదన్నారు. పూర్వీకులు స్వచ్ఛమైన ప్రకృతిని మనకు వారసత్వంగా అందించారనీ, మనం కూడా రేపటితరానికి స్వచ్ఛమైన ప్రకృతిని అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. దానికోసమే హిల్ట్ పాలసీ తెచ్చామన్నారు. ప్రతిపక్షలు హిల్ట్ పాలసీని సాదాసీదా భూ మార్పిడిగా చూస్తున్నారనీ, కానీ దీని పరిధి చాలా విస్తృతమైందని వివరించారు. హిల్ట్ విధానంపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తామన్నారు.



జీవో నెంబరు 19కి సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారాలు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చిందనీ, స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకు వస్తే కొంత ఫీజు తీసుకుని ల్యాండ్ కన్వర్షన్ చేస్తామన్నారు. 2013లోనే రెడ్, ఆరెంజ్ పరిశ్రమలు ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. మంత్రులు భూ యజమానులు కాదనీ, ప్రభుత్వంలో ఉన్న ట్రస్టీలు మాత్రమేనని చెప్పారు. భూ మార్పిడిపై బలవంతం ఏమీలేదన్నారు. పారిశ్రా మికవేత్తలకు ఇష్టమైతేనే భూ మార్పిడి చేస్తామని వివరించారు. విధానం బయటకు రాకముందే ప్రతిపక్షలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయనీ, ఆ పద్ధతి మార్చుకోవాలనీ, ఇప్పటికైనా పర్యావరణ విధ్వంసం ఆగాలని అన్నారు.

సమగ్రాభివద్ధికే క్యూర్, ప్యూర్, రేర్ పాలసీ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ రైజింగ్-2047 విధాన పత్రాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పత్రం భవిష్యత్ తరాలకు దిశా నిర్దేశం చేస్తుందని చెప్పారు. దీనిపై అనేక వేదికలపై చర్చలు జరిగాయనీ, ప్రజల అమోదంతో తుది పత్రం రూపకల్పన జరిగిందన్నారు. 1991 నుంచి ప్రతి దశాబ్దంలో స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి రెట్టింపు అవుతున్నదనీ, ప్రస్తుతం రాష్ట్రం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉందన్నారు. ఇదే ఆర్థిక వేగం కొనసాగితే 2047 నాటికి సహజంగానే 1.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ఆర్థికవేత్తలు చెబుతున్నారని వివరించారు. కానీ రాష్ట్రంలోని ప్రతి రైతు, దళితులు, గిరిజనులు, ప్రతి మహిళను అభివద్ధిలోకి తీసుకురావడానికి అది సరిపోదన్నారు.

## ఆధారాల్లేకుండా మాట్లాడొద్దు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఏ విషయంపైన్నైనా ఆధారాల్లేకుండా మాట్లాడొద్దంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబౌ బీఆర్ఎస్, బీజేపీలకు హితవు పలికారు. తమ ప్రభుత్వ విధానాల్లో ఎక్కడైనా తప్పులు దొర్లినా, అక్రమాలు జరిగాయని తేలినా పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని వారు స్పష్టం చేశారు. అన్ని విషయాలనూ ప్రజలముందు ఉంచుతామని వ్యాఖ్యానించారు. అందువల్ల ప్రభుత్వంపై అడ్డగోలుగా విషం కక్కొద్దని సూచించారు. 2014 నుంచి నేటి హిల్ట్ పాలసీ వరకూ జరిగిన అన్ని లావాదేవీలపై విచారణ చేయించటానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. మంగళవారం శాసనసభలో హిల్ట్ పాలసీపై మంత్రి శ్రీధర్‌బాబు, తెలంగాణ రైజింగ్-2047, విజన్ డాక్యుమెంట్‌పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చర్చను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ రెండింటినీ విడివిడిగా కాకుండా కలిపే చర్చిద్దామంటూ వారు ప్రతిపాదించారు. అనంతరం బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు ఈ రెండు అంశాలపై పలు అంశాలను లేవనెత్తారు. వాటికి స్పష్టతనివ్వాలంటూ వారు కోరారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం, మంత్రి సుదీర్ఘ వివరణలిస్తూ ప్రసంగించారు.

తొలుత శ్రీధర్‌బాబు మాట్లాడుతూౌ హిల్ట్ పాలసీలోని పలు సాంకేతిక, న్యాయపరమైన అంశాలను సోదాహరణంగా వివరించారు. హైదరాబాద్ నగరం చుట్టుపక్కల ఉన్న వివిధ పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలంటే మొదట అక్కడి భూముల సర్వే, ఆ తర్వాత సంబంధిత అనుమతులు, ఆర్థికపరమైన అంశాలు, న్యాయపరమైన చిక్కుముడులన్నింటినీ ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. వీటిపై తమ ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ముందుకు పోతోందని అన్నారు. కాలుష్య రహిత హైదరాబాదే తమ లక్ష్యమని చెప్పారు. సభ్యులందరూ ఈ విషయాలను అర్థం చేసుకోవాలని కోరారు.

డిప్యూటీ సీఎం మాట్లాడుతూౌ హిల్ట్ పాలసీ లేకపోతే ఎకరాకు రూ.12 లక్షల ఆదాయమే వచ్చేదని, కానీ ఈ పాలసీతో ఎవరూ ఊహించనంతగా అది రూ.7 కోట్లకు చేరుకోబోతోందని తెలిపారు.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ఫ్రీ హోల్డ్, గ్రిడ్ పాలసీ ద్వారా రూ.574 కోట్ల ఆదాయం వచ్చే చోట.. రూ.10,776 కోట్ల రాబడి రాష్ట్ర ఖజానాకు వచ్చే విధంగా హిల్ట్ పాలసీకి రూపకల్పన చేశామని వివరించారు.



రాష్ట్ర విభజన తర్వాత బీఆర్ఎస్ హయాంలో మూడు రకాలైన భూ విధానాలు తీసుకొచ్చారని, కానీ వాటి వల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. కానీ తాము రూపొందించిన హిల్ట్ పాలసీ వల్ల తెలంగాణకు అనేక రకాలుగా లాభం జరుగుతుందని చెప్పారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పరిశ్రమలను తరలించేందుకు వీలుగా 2012లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం.. ఒక కమిటీని వేసిందని గుర్తు చేశారు. ఆ కమిటీ 2013లో ఒక నివేదికను కూడా సమర్పించిందని వివరించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యల్లో భాగంగా 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సాధిస్తామంటూ ప్రధాని మోడీ చెబుతున్నారు.. అలాంటప్పుడు తెలంగాణలో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు.

అనంతరం శాసనసభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. ఐదు రోజులపాటు (మొత్తం 40.45 గంటలు) సభా కార్యకలాపాలు కొనసాగాయని ఆయన తెలిపారు. అసెంబ్లీలో ప్రస్తుతం కాంగ్రెస్‌కు 66 మంది, బీఆర్ఎస్‌కు 37, బీజేపీకి 8, ఎంఐఎంకు 7, సీపీఐకి ఒక్కరు చొప్పున మొత్తం 119 మంది సభ్యులున్నట్టు స్పష్టం చేశారు. 32 ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానాలివ్వగా, సభ్యులు 82 అనుబంధ ప్రశ్నలను వేశారు. మొత్తం 13 బిల్లులను ఆమోదించగా, నాలుగు అంశాలపై స్వల్పకాలిక చర్చలు జరిగాయని తెలిపారు


## రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై పెరుగుతున్న దాడులు

జహీరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరిగిపోతున్నాయని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం రంజోల్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం గురుకుల పాఠశాలలో, సంగారెడ్డి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాడులను నివారించేందుకు నేరస్తులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి అనేక దఫాలుగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నట్టు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ల్యాండ్, పోలీసు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్‌ను ఆదేశించినట్టు తెలిపారు. రాష్ట్రంలోని నారాయణపేట, మహబూబ్‌నగర్‌లో రెండు గ్లాసుల పద్ధతి, సూర్యాపేట, జగిత్యాల, వికారాబాద్, లాంటి ప్రాంతాల్లో దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, జహీరాబాద్‌లో కూడా జరగడం ఎంతో బాధాకరమని అన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నీరుగార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు నిరసనగా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను సైతం కలసి ఎస్సీ, ఎస్టీ నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా చర్యలు చేపట్టాలని ఉద్యమం చేపట్టనున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర




బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు కేటాయిస్తున్న నిధులు వినియోగంలోకి రాకపోవడంతో వారి పరిస్థితులు రాను రాను దినదిన గండంగా మారుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించామని, వాటిని పరిశీలించి బాధితులకు అందించాలని కలెక్టర్‌కు సూచించారు. మెట్రో పాలిటన్ జిల్లాలకు వెయ్యి ఇండ్లు మంజూరు చేయనున్నట్టు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు వారికే ఖర్చు చేయాలని ఆదేశించారు.

## గొడవలు సహజం..సర్దుకుపోవాలి





జనగామ :అమృత్ తెలంగాణ: ఏ కుటుంబంలో అయినా గొడవలు ఉండటం సహజమని, ఇప్పుడున్న పరిస్థితుల్లో అయితే ఇది సర్వసాధారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శాసనమండలిలో బీఆర్ఎస్ పదేండ్ల పాలనపై కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలపై ఆయన విలేకరులతో పరోక్షంగా స్పందిం చారు. గొడవలు జరిగినప్పుడు అలుగుడు, గులుగుడు ఉంటాయని, సర్దుకుపోవాలని.. లేదంటే కాంగ్రెస్ నేతలకు సందు దొరుకుద్దని ఆయన వ్యాఖ్యానించారు. జనగామ జిల్లాలో మంగళవారం బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల అభినందన కార్యక్రమాన్ని జనగామలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. అంతకుముందు జనగామలో రోడ్ షో నిర్వహిం చారు. అనంతరం జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ లీడర్ కాదని.. రీడర్ అని విమర్శించారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో అడ్డగోలుగా హామీలు ఇచ్చి రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలను మోసం చేశాడని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన రాహుల్‌గాంధీ మాటలు విని ప్రతి నిరుద్యోగి విద్యార్థి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించారని తెలిపారు. ప్రజలకిచ్చిన హామీలను మరిచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో రోత కూతలు కూస్తున్నారని విమర్శించారు.

ఆడబిడ్డలకు బతుకమ్మ చీర పెట్టే మొఖం లేని, ఆడబిడ్డలకు నెలకు రూ.2500 ఇవ్వలేని సీఎం రేవంత్ రెడ్డి.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. జనగామ ర్యాలీ చూస్తే కేసీఆర్.. మరోసారి ముఖ్యమంత్రి అయ్యారనిపిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు చేసినా, ఒత్తిడులకు గురిచేసినా పార్టీ కోసం నిలబడిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు అని తెలిపారు.

గెలిచిన ప్రతి ఒక్క సర్పంచ్.. మున్సిపల్ ఎన్నికల్లోనూ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జనగామ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ప్రేమలతా రెడ్డి, పోకల జమున, నాయకులు సిద్ధి లింగం, బండ పద్మ, మేకల కళింగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నోబెల్ గ్రహీత అమర్త్యసేన్‌కూ 'సర్' నోటీసులు

కోల్‌కతా :అమృత్ తెలంగాణ: కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) విచారణకు హాజరుకావాలని నోబెల్ గ్రహీత అమర్త్యసేన్‌కూ నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే టీమ్ ఇండియా పేసర్ మహమ్మద్ షమి, తణమూల్ కాంగ్రెస్ ఎంపీ, నటుడు దేవ్‌కు ఈసీ నోటీసులు ఇవ్వడంపై తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ విమర్శలు గుప్పించారు. ఇదంతా బెంగాల్ ప్రజలను లక్ష్యంగా చేసుకోవడమేనని దుయ్యబట్టారు. "ఇది తీవ్ర విచారకరం. వారు అమర్త్యసేన్‌కూ నోటీసులు పంపారు. ఆయన ఒక నోబెల్ గ్రహీత. దేశం గర్వించదగ్గ వ్యక్తిని విచారణకు ఎలా పిలుస్తారు?



ప్రపంచకప్‌లో దేశం తరఫున ఆడిన షమికి, ప్రముఖ నటుడు దేవ్‌కు వారు నోటీసులు పంపారు. ఇది వేధింపుల కిందికే వస్తుంది. సర్ పేరుతో బెంగాల్ ప్రజలను బీజేపీ-ఈసీ లక్ష్యంగా చేసుకున్నాయి" అని అభిషేక్ ఆరోపణలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం (ఈసీఐ) నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## రాజకీయ శక్తిగా తిరిగివస్తా: కవిత




హైదరాబాద్: అమృత్ తెలంగాణ:శాసన మండలిలో కవిత తన రాజీనామాకు గల కారణాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె భావోద్వేగానికి గురయ్యారు. అదే సందర్భంలో కవిత కీలక ప్రకటన చేశారు. నేను ఈ రోజు వ్యక్తిగా బయటకు వెళ్తున్నాను.. రేపు ఒక శక్తిగా సభలోకి ప్రవేశిస్థాను అని అన్నారు. రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదిక రాబోతోందని చెప్పారు. రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి మారుతుందని ఆమె ప్రకటించారు."ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది. రాష్ట్రంలో సాధించింది ఏమి లేదు..జాతీయ పార్టీ ఎందుకో నాకర్థం కాలేదు. నాది ఆస్తుల పంచాయతీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ. రాష్ట్రంలో ఓ కొత్త రాజకీయ వేదిక రాబోతోంది. విద్యార్థులు, నిరుద్యోగులు, అన్నివర్గాల కోసం పనిచేస్తా. అవమానభారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి.. రాజకీయ పార్టీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం. కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతా. వ్యక్తిగా సభ నుంచి వెళ్తున్నా.. రాజకీయ శక్తిగా తిరిగివస్తా" అని కవిత అన్నారు.

# వందశాతం తప్పులేని ఓటర్ జాబితా రూపొందించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





మున్సిపల్ అధికారుల నుండి ఓటర్ జాబితా తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఓటర్ జాబితా సవరణను ఎలాంటి తప్పులు లేకుండా చేపట్టి, ఆరోగ్యవంతమైన ఓటర్ జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో వార్డు అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గత మున్సిపల్ ఎన్నికల ఓటర్ జాబితాను ఆధారంగా తీసుకొని, వార్డుల వారిగా క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి జాబితాను నవీకరించాలని సూచించారు. లోకాలిటీ, హౌస్ నంబర్, ఓల్డ్ ఓటర్ లిస్ట్ వివరాలను క్షణ్ణంగా పరిశీలించి, సంబంధిత ఓటరు వార్డు బౌండరీలో ఉన్నారా లేదా అన్న విషయాన్ని నిర్ధారించాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి నమోదు సరిచూసి వందశాతం తప్పులేని ఓటర్ జాబితాను రూపొందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, మున్సిపల్ కమిషనర్ రాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# అటవీ ప్రాంతాల్లో రహదారి పనుల అనుమతులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో అటవీ ప్రాంతాల మీదుగా ప్రతిపాదించిన రహదారి నిర్మాణ పనులకు సంబంధించి అటవీ శాఖ అనుమతులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ (డీపీఆర్ఈ) పరిధిలోని 11 కీలక రహదారి పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ సంరక్షణ చట్టాల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ అభివృద్ధి పనులు కొనసాగించాలని సూచించారు. తిరస్కరణకు గురైనవి, పెండింగ్‌లో ఉన్న రహదారి పనుల దరఖాస్తులపై ఇంజనీరింగ్ అధికారులు వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, అటవీ శాఖ అధికారుల సమన్వయంతో పూర్తి స్థాయి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అటవీ డివిజనల్ అధికారి చిన్న విశ్వనాథ్ బుసా రెడ్డి,అటవీ క్షేత్ర అధికారులు గులాబ్ సింగ్,పుండలీక్,సంతోష్,అటవీ,ఇంజనీరింగ్‌శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా రూపకల్పనలో పూర్తి పారదర్శకత పాటించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికలు, ఓటర్ల జాబితా సవరణ, అభ్యంతరాల పరిష్కారంపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఓటర్ల జాబితా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు, డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను క్షణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. జాబితా సవరణలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. సమావేశంలో లేవనెత్తిన పలు సందేహాలకు కలెక్టర్ సమాధానాలు ఇస్తూ, వారి సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు. వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ల జాబితా ప్రదర్శన తదితర అంశాలపై మున్సిపల్ అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల (భూక్తపూర్), ప్రభుత్వ పాఠశాల (బొక్కలగూడ) లో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ సంకేతాలు, సురక్షిత ప్రయాణ విధానాలు, ద్విచక్ర వాహనాల వినియోగంలో హెల్మెట్ ప్రాముఖ్యత, వాహనాలను అతివేగంగా నడపడం వల్ల కలిగే ప్రమాదాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగితే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, ఉదాహరణల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా శాఖ నుండి హరింద్ర కుమార్, నిహారిక, రమేష్ రెడ్డి, సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోస్టర్ పాయింట్ లో మాల లకు తీవ్ర నష్టం

**అసెంబ్లీలో మాలల సమస్యలపై గళమెత్తిన్న.ఆర్. నాగరాజుకు ధన్యవాదాలు.**

**మాల ప్రజాప్రతినిధులు నోరు విప్పాలి; మీకు అండగా మేముంటాం మాల మహానాడు నిర్మల్.**



నిర్మల్ జిల్లా మాల మహానాడు నాయకుల సమావేశం

నిర్మల్ జిల్లా / జనవరి 6( అమృత్ తెలంగాణ ) జిల్లా ప్రతినిధి నిర్మల్ జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో మంగళవారం రోజు బుధవార్ పేట్ మాల సంక్షమ సంఘ భవనంలో జిల్లా కన్వీనర్ కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణ బిల్లు రోస్టర్ పాయింట్ల లో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని అందుకు మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు సర్పంచులు ప్రజా ప్రతినిధులు అందరూ కూడా స్పందించాలని అన్నారు.


జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ

శీతాకాల అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ చట్టం వల్ల మాల సామాజిక వర్గానికి జరుగుతున్న నష్టం, రోస్టర్ విధానంలోని లోపాలపై చర్చించాలని కోరుతూ నిన్న అసెంబ్లీలో మాల సామాజిక వర్గం ఎదుర్కొంటున్న అన్యాయాలపై గళమెత్తిన ఎమ్మెల్యే.ఆర్. నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇతర మాల ప్రజాప్రతినిధులు కూడా నాగరాజును స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వంలో కీలక పదవుల్లో ఉన్న భట్టి విక్రమార్క, వివేక్ వెంకటస్వామి, ప్రసాద్ కుమార్ వంటి నాయకులు ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్లపై మౌనం వీడి, మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

మా మద్దతు మీకే:

"మాల సామాజిక వర్గ సమస్యల కోసం అసెంబ్లీలో గళం విప్పే ప్రతి ప్రజాప్రతినిధికి మాల మహానాడు జేఏసీ అండగా ఉంటుంది. వారిని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యతను మేము తీసుకుంటాం" అని ఆయన స్పష్టం చేశారు. మాలల హక్కుల కోసం పోరాటం ఆపేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా నాయకులు ఎలుమల రాజేశ్వర్, ఈ. పురుషోత్తం, దోనగిరి లక్ష్మణ్, దొంగరి రాజలింగం, గంగాధర్, ఏర సాంబయ్యా, మౌర్య లింగం, ఎలమల ముత్తన్న, ఎర గంగాధర్, ప్రభాకర్, బత్తుల చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించాలీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు......



అధికారులకు నిర్మల్ ఉత్సాహాలపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



హాజరైన అధికారులు

నిర్మల్ జిల్లా జనవరి 6 అమృత్ తెలంగాణ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్మల్ ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత సంవత్సరం నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందామని గుర్తు చేశారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ఉత్సవాల వేదిక ద్వారా ప్రజలకు పరిచయం చేయగలిగామని అన్నారు. ఈ సంవత్సరం మరింత ఉత్సాహంతో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమాల నిర్వహణకు ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని సిద్ధం చేయాలని, సుందరీకరణ పనులు చేపట్టి మరుగుదొడ్లు, లైటింగ్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఈఓ భోజన్న, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ నర్సయ్య, డీపీఆర్వో విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఈడీఎం నదీమ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఓటరు జాబితా పై అభ్యంతరాలు నిర్నిత గడువులో సమర్పించాలి : కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.....



మున్సిపాలిటీ ఎన్నికల ఓటరు జాబితా పై అధికారులతో సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా జనవరి 6 అమృత్ తెలంగాణ మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాపై ఉన్న అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వేరు వేరుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా తయారీ, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా ప్రచురణ ప్రక్రియపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మున్సిపాలిటీల వారీగా ఇప్పటివరకు ముసాయిదా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను సమీక్షంచి, వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే ఈ నెల 9వ తేదీ వరకు సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు లేదా జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. అందిన ఫిర్యాదులను వార్డు అధికారులు, బీఎల్ఓలు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10వ తేదీన మున్సిపాలిటీల పోలింగ్ స్టేషన్‌ల వారీగా తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు, సమగ్ర ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటరు జాబితా, మ్యాపింగ్, వలస ఓటర్లు, చిరునామాలు తదితర అంశాలపై తమ అభ్యంతరాలు, సందేహాలను వ్యక్తం చేయగా అధికారులు వాటిని నివృత్తి చేశారు. ఫిర్యాదులకు సంబంధించి పూరించాల్సిన వివిధ ఎన్నికల ఫారములపై వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించేందుకే షీ టీమ్స్: సీఐ నాగార్జున

ఊరుకొండ : అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని.. ప్రతి మహిళ షీ టీమ్స్ పై అవగాహన కలిగి ఉండాలని సీఐ నాగార్జున అన్నారు. మంగళవారం ఊరుకొండ మండల పరిధిలోని ఉరుకొండపేట గ్రామ శివారులో గల సూర్యలత స్పిన్నింగ్ కాటన్ మిల్లులో స్వీట్ డ్రీమ్స్ వారి ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సిసిఎస్ సీఐ శంకర్, ఎస్సై కృష్ణదేవ, సైబర్ క్రైమ్ ఎస్ఐ రమాదేవి, రజిత, మానవ అక్రమ రవాణా సిబ్బంది ఏఎస్ఐ జానకి రాములు, సిబ్బంది వెంకట్ రాములు, వెంకటయ్య గౌడ్, వెంకటస్వామి, పద్మ, ఊరుకొండ పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

పిల్లలు చదువులో రాణించాలి
ఒక్క ఫోన్ కాల్ తో ఎమ్మెల్యే మీ దగ్గరకే వస్తాడు
ప్రతీ పేద కుటుంబానికి ఇల్లు అందజేసే బాధ్యత నాది
విద్యాభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ పాటు పడుతా
పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్





భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నెరడిగొండ మండలంలోని నారాయణ్ పూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ. 10 లక్షలతో మంజూరు అయిన ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తు నిర్మాణానికి విద్య అవసరమని, విద్యాభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ పాటు పడతానని అన్నారు. అడగకపోయిన గ్రామానికి 1 కోటి 50 లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేయించాం, 40 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేల సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు కేసీఆర్ నాణ్యమైన ఉచిత విద్యను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర లక్ష్మ ఉష, ఉప సర్పంచ్ జాదవ్ అనూష బాయి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నానక్ సింగ్, జాదవ్ గణేష్, నాయకులు అనిల్ యాదవ్, ఎంపిడిఓ, పచు సింగ్, గులాబ్, రాజు, నజీర్, పవన్, అశోక్, రాం, మరియు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు రమేష్, కృష్ణ, జీవన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్

# అసెంబ్లీ లో సమస్యలపై గలమెత్తిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతున్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి

అమృత్ తెలంగాణ జనవరి 6 అసెంబ్లీ సమావేశంలో భాగంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పలు ప్రజా సమస్యలపై మాట్లాడారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ ల సుమారు 13000 అక్రిడేషన్ కార్డుల తగ్గింపు చేశారని అన్నారు. ఆర్టీసీ ద్వారా మహిళల ఉచిత బస్సు కు సంబంధించిన కంపన్సేషన్ ను ప్రభుత్వం డిపాజిట్ చేయాలని, అలాగే ఆర్టీసీ ను ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరడం జరిగిందన్నారు. స్వర్ణకారుల సమస్యలను సైతం ప్రస్తావిస్తూ, వారికి 5000 ల వరకు పెన్షన్ ఇవ్వాలని కోరారు, ముఖ్యంగా తెలంగాణ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ వారి డిమాండ్ మేరకు ఉద్యోగాలను ఏజెన్సీ ద్వారా కాకుండా ప్రభుత్వమే ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

గురుకుల పాఠశాలల్లో సైతం అనేక సమస్యలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని అన్నారు. అనేక ప్రజా సమస్యలను అసెంబ్లీ లో లేవనెత్తి ప్రభుత్వం వాటికి తక్షణ చర్యలు చేపట్టాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు కోరారు.

# లాటరీల పేరుతో మోసం చేసే వారిపట్ల చర్యలు తప్పవు.

బోథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, అదుపులో నిందితుడు.
ప్రజలను మోసం చేసేవారిపట్ల, లాటరీల పేరుతో లూటీ చేసే వారిపట్ల కఠిన చర్యలు
ఒక టికెట్టు 2000 చొప్పున మోసం చేసే ప్రయత్నం.
లాటరీలో ఒక ప్లాటు బహుమతులు అని ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేసిన నిందితుడు.
మోసానికి వినియోగించాలనుకున్న 13 లాటరీ టికెట్స్ బుక్స్ స్వాధీనం.
వ్యాపారస్తులు లక్కీ లాటరీల పేరుతో మోసం చేస్తే చర్యలు తప్పవు.
ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.
నిందితుడు తుమ్మ మహిపాల్ (38) s/o గంగన్న, సోనాల.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సొనల గ్రామానికి చెందిన తుమ్మ మహిపాల్ అనే వ్యక్తి తన సొంత ఫ్లాట్ పై ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో, మరియు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని లాటరీ పేరుతో అమాయకులను మోసం చేసే ప్రయత్నం చేయడంతో బోథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి,నిందితున్ని అదుపులో కి తీసుకోవడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. నిందితుడు టికెట్ 2000 చొప్పున ప్రజలకు విక్రయించాలనుకుని మోసం చేసే ప్రయత్నం చేయడం జరిగిందని తెలిపారు. ఇతని వద్దనుండి 13 లాటరీ బుక్స్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

ప్రజలను మోసం చేసే వారి పట్ల, లాటరీలు చేస్తూ లూటీ చేసే వారి పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపారస్తులు లక్కీ లాటరీల పేరుతో లక్కీ డ్రా ల పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తే వారిపై చర్యలు తప్పవని అన్నారు. ప్రజలు లక్కీ లాటరీల పేరుతో ఉన్న వ్యాపారస్తుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# ఒరిజినల్ ఐడి సరిచూసుకొని జిరాక్స్ కాపీ తీసుకొని లాడ్జిలను అద్దెకు ఇవ్వాలి.

పోలీసు ముందస్తు అనుమతి లేనిది, మల్టీ లెవెల్ మార్కెటింగ్ సమావేశాలకు లాడ్జిలను ఇవ్వరాదు.
లాడ్జిలో ప్రతి ఫ్లోర్ నందు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి.
పట్టణంలోని లాడ్జిల యాజమాన్యాలు నిర్వాహకులచే సమావేశం.
ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి లాడ్జి కు వచ్చే వ్యక్తుల ఒరిజినల్ ఐడి కార్డ్ సరిచూసుకొని జిరాక్స్ కాపీని తమ వద్ద ఉంచుకొని, రిజిస్టర్ల లో లాడ్జికు వచ్చిన ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేసి రూములను కేటాయించాలని ఆదిలాబాద్ డిఎస్పీ యల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈరోజు స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ లాడ్జి యజమానులు, లాడ్జిల ప్రతి ఒక్క ఫ్లోర్ నందు సిసిటీవీ కెమెరాలను లాడ్జి ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను కవర్ చేసేలా సిసి టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీసు ముందస్తు అనుమతులు లేకుండా మల్టీ లెవెల్ మార్కెటింగ్ చేసే వారికి హొటల్ళ్ను అద్దెకు ఇవ్వకూడదని తెలిపారు. వారిద్వారా ఎలాంటి మోసాలు జరిగితే బాధ్యత వహించవలసి వస్తుందని తెలిపారు. మైనర్ అమ్మాయిని మేజర్ అబ్బాయి లాడ్జిల వద్ద తీసుకువచ్చి నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని తెలిపారు. ఏ లాడ్జి నందు అయిన వ్యభిచారం, గేమింగ్, మట్కా, అసాంఘిక కార్యకలాపాలు జరిగినట్లయితే ఓనర్లపై నిర్వాహకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రైవేటు ట్రావెల్స్ బస్సులలో గూడ్స్ సరుకులను రవాణా చేయవద్దు.
ప్రతి ప్రైవేటు బస్సు నందు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి.
రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ వాహనాలను నడపాలి.
డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఓనర్లు బాధ్యత వహించాలి.



ప్రైవేట్ ట్రావెల్స్ ఓనర్స్ తో సమావేశం ఏర్పాటు.

ప్రైవేటు బస్సు ట్రావెల్స్ యజమానులచే ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి గారు మాట్లాడుతూ వాహన ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, వాహనాలు నడిపే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. వాహనాలను ఇచ్చే ముందు డ్రైవర్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించి ఇవ్వాలని తెలిపారు. అనుమానాస్పద ప్రయాణికులు గంజాయి, నిషేధిత పదార్థాలు రవాణా చేయకుండా ఓనర్లు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్యాసింజర్ వాహనాల పైభాగంలో అధిక మొత్తంలో గూడ్స్ ను నింపి, వాహన ప్రమాదాలు జరిగేలా చేసే వారి పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి అనుమానస్పద వ్యక్తుల సమాచారమున్న వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కే నాగరాజు,కర్రస్వామి, కే ఫణి ధర్, మరియు రిజర్ ఇన్స్పెక్టర్ టి మురళి పాల్గొన్నారు.

# చవారా అకాడమీ అంతర్ పాఠశాల ఖోఉఖో పోటీల్లో శ్రీ చైతన్య పాఠశాల ఘన విజయం









అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్: చవారా అకాడమీ, ఆదిలాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ పాఠశాల ఖోఉఖో పోటీల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచి బాలురు మరియు బాలికల విభాగాల్లో ప్రథమ బహుమతి సాధించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన జట్లు పాల్గొనడంతో పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. అయినప్పటికీ శ్రీ చైతన్య పాఠశాల జట్లు సమన్వయం, పట్టుదలతో ఆడుతూ విజేతలుగా నిలిచాయి. విజేతలకు ట్రోఫీలు, పతకాలు మరియు రూ. 10,000 నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలు విద్యార్థుల శారీరక–మానసిక వికాసానికి ఎంతో అవసరమని, ఇలాంటి పోటీల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు మరియు క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని తెలిపారు. పాఠశాల యాజమాన్యం, శారీరక విద్య ఉపాధ్యాయులను మరియు విజేతలను అభినందించారు.

# రాయికల్ పట్టణంలో పర్యటించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలన ...... పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు.




రాయికల్ అమృత్ తెలంగాణ జనవరి 06: రాయికల్ పట్టణ సమావేశంలో పాల్గొన్న జీవన్ రెడ్డి ఆయన మాట్లాడుతూ అవకాశవాదులు,ఆశపడుతున్నారు అడ్డుకుంటాం...!రాయికల్ మున్సిపాలిటీలో తై బజార్ రద్దు చేస్తాం,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి,ఉగాదికి నూతన పెన్షన్లు మంజూరు హుస్సేన్ సాగర్ తరహా మాదికుంటను మారుస్తాం 5కోట్ల నిధులతో ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటా అని మాజీమంత్రి జీవన్ రెడ్డి అన్నారు.కష్టకాలంలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ జెండా మోసిన వారికే పార్టీ టికెట్టు దక్కుతుందని అవకాశవాదులు ఆశపడుతున్నారని,అడ్డుకుంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లను మాజీ మంత్రి పరిశీలించి అనంతరం పట్టణంలోని విఎస్ గార్డెన్ లో మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేసిన 60 డబుల్ బెడ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి విడతలవారీగా బిల్లులు మంజూరు చేసిందన్నారు.త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులకు 5కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్లు రెండు వేలకు పెంచాలని సూచించడంతో 2000 పెంచినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు లేక తొమ్మిదేళ్లు ప్రజలు ఇబ్బందులు పడ్డారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందించి అందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేసేందుకు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.మాదిగ కుంటను మురికి కుంటగా మార్చారని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే మాదికుంటను శుద్ధిచేసి హుస్సేన్ సాగర్ తరహా జల దృశ్యంగా మారుస్తామన్నారు.బోర్నపల్లి బ్రిడ్జితో రాయికల్ పట్టణం వ్యాపారంలో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.

# పేదలకు అల్పాహారం పంపిణీ.

వెంట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 06: మెట్టుపల్లిలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగర్ రిలీఫ్ సర్వీస్ ఆకలి నివారణ సేవా కార్యక్రమం లో భాగంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్మల శ్రీనివాస్ రావు సమక్షంలో సాయి నగర్ కాలనీ నగర్ లోని పేదలకుఅల్పా హారం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండరాం పంపిణీ చేశారు లయన్స్ క్లబ్ ఆదేశాల మేరకు అంగర్ రిలీఫ్ సర్వీస్ లో భాగంగా పేదలకు ఆహారం అందించాలని దృఢ సంకల్పంతో లయన్స్ క్లబ్ ఆకలి నివారణ సేవ కార్యక్రమం చేపట్టిందని దీనిని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఇటువంటి కార్యక్రమాలు ప్రజల ముందుకు తీస్తుకుతున్న మెట్టుపల్లి లైన్స్ క్లబ్ వారిని అభినందిస్తున్నానని అన్నారుఅధ్యక్షులు వేల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మెట్పల్లి వారి ఆధ్వర్యంలో అంగర్ రిలీఫ్ సర్వీస్ కార్యక్రమంలో భాగంగా తొమ్మిది రోజులపాటు వివిధ ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్మల శ్రీనివాసరావు.డి సి టి గాలి పెల్లి వెంకటి జెడ్ సి పోలీస్ శ్రీనివాస్ ,ప్రోహర్ తుకారాం. బొమ్మల శంకర్.మద్రి భాస్కర్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





# చోరికి గురైన 83 సెల్ ఫోన్ల రికవరీ

తొమ్మిది లక్షల తొంభై ఆరు వేల విలువ గల ఫోన్లను బాధితులకు అందజేత

ఇప్పటి వరకు రెండు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల,ఇరవై వేల రూపాయల విలువ గల ఫోన్లను బాధితులకు అప్పగించిన నిర్మల్ పోలీసులు

మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా www.ceir.gov.in లో రిజిస్టర్ చేసుకోవాలి.

సెకండ్ హ్యాండ్ మొబైల్స్ లో చోరీ ముఠాలను గుర్తించాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశం




అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి. నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశనుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి CEIR పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి 83 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని CEIR ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరి గురైన 83 మొబైల్ ఫోన్లు (తొమ్మిది లక్షల తొంభై ఆరు వేల విలువ గల ఫోన్లను) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

మొబైల్ వినియోగదారులను అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి CEIR వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. CEIR వెబ్సైట్లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1910 ఫోన్లు (సుమారుగా రెండు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల,ఇరవై వేల రూపాయల విలువ గల ఫోన్లను) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. వినియోగదారులు,సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనేటప్పుడు అవి ఎక్కడి నుండి వచ్చినవి, చోరీకి గురైనవో కాదో సరిచూసుకోవాలని, అనుమానం ఉన్న ఫోన్లను కొనరాదని తెలిపారు. అంతేకాకుండా ఒకే వ్యక్తి వద్ద లేదా కొద్ది మంది వద్ద పెద్ద సంఖ్యలో మొబైల్స్ దొరికితే, వారు ఏదైనా చోరీ ముఠా లేదా అనుమానాస్పద కార్యకలాపాలలో భాగమా అనే దానిపై సమగ్ర విచారణ చేయాలని అడిషనల్ ఎస్పీకి ప్రత్యేక సూచనలు ఇచ్చారు. CEIR ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి.





మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 06: టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటూ ప్రజల సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 8 లక్షల 30వేల గల చెక్కులను వారి నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. ప్రజాభివృద్ధి సంక్షమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం సహాయనిధి ద్వారా అందజేయడంజరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,పాతధాంరాజ్ పల్లి ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేశ్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి,జిల్లా కిసాన్ సేల్ ఉప అధ్యక్షులు దామెర రాజశేఖర్ రెడ్డి,ఎండి జాఫర్,బైండ్ల శ్రీకాంత్, సీఎం సహాయనిధి లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విధి కుక్కల పట్టి వేత.





మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 06:మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో స్వతంత్ర ఎనిమల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ద్వారా మెట్పల్లి పట్టణంలోని 3,15,16,24 వార్డులలో వీధి కుక్కలను పట్టడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ మెట్ పల్లి పట్టణంలోని 3, 15, 16, 24 వార్డులలో వీధి కుక్కలను పట్టడం జరిగిందని పట్టిన వీధి కుక్కలను జరిగిందనిఎనిమల్ హెల్త్ సెంటర్కు తరలించి ఆపరేషన్ చేసిన తర్వాత తిరిగి వీధులలో వదిలిపెట్టడం జరుగుతుందని అన్నారు. ఇక ప్రతిరోజు అనివార్డులలో వీధి కుక్కలు పట్టిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ముజీబ్,నరేష్, పాల్గొన్నారు.

# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కోర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్థమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉ ందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా


బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫొటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు పాటు ఒక అర్ధవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా



మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.




# జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచుర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com